అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 26 ఆగష్టు 2024 పేజీలు : 04

# విశ్వాన్ని నడిపిస్తున్నది శ్రీకృష్ణుడే

- ఆయన సూచించిన సన్మార్గంలో ప్రతి ఒక్కరు నడుద్దాం
- అర్బన్ నియోజకవర్గ ప్రజలకు శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, ఎంపిలు



మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం అర్బన్, ఆగస్టు 25 ప్రభాతవార్త**

ఈ విశ్వాన్ని నడిపిస్తున్నది శ్రీకృష్ణుడేనని ఆయన సూచించిన సన్మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపి అంబికా లక్ష్మినారాయణ పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలోని చెరువు కట్ట వద్ద ఉన్న ప్రజాపిత బ్రహ్మకుమారీల ఈశ్వరీయ విశ్వవిద్యాలయంలో జరిగిన మ ఒదటి వార్షిక వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అలాగే ఆశ్రమంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపి అంబికా లక్ష్మినారాయణ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రయోజనం గావించి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపి అంబికా లక్ష్మినారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల నృత్యాలు ఎంతో అలరించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తనను ఈ కార్యక్రమానికి ఆహ్వానించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తె లిపారు. శ్రీ కృష్ణుడు ఈ విశ్వాన్ని ఒక సందేశం ఇచ్చారన్నారు. ఒక మనిషి జీవితం ఎలా ఉండాలో మనం ఎలా నడుచుకోవాలో భగవద్గీతలో చక్కగా వివరించారన్నారు. అనంతరం ఎమ్మెల్యే, ఎంపిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీ, టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటప్ప, మాజీ కార్పోరేటర్ పావురాల శేఖర్, టిడిపి మైనార్టీ నాయకుడు తాజుద్దీన్, బిసి సెల్ రాష్ట్ర నాయకుడు జోగి రాజేంద్ర, బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కోసం పోటీ పడుదాం

- ఆర్యవైశ్యుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం నేతలు

**అనంతపురం అర్బన్, ఆగస్టు 25 ప్రభాతవార్త**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడటానికి ఆర్యవైశ్యులు పాత్ర ఎంతో కృషి చేశారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం కొత్తూరు అమ్మవారి శాలలో ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపి అంబికా లక్ష్మినారాయణకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే, ఎంపికు ఘన స్వాగతం పలికారు. మొదటి నుంచి తమకు అనుకూలంగా ఉన్న ఎమ్మెల్యే,ఎ ంపిలకు సన్మానం చేయానలి చాలా రోజుల నుంచి అనుకున్నామని ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అన్నారు. ఇప్పటికే సమస్యలను ఎమ్మెల్యే, ఎంపి దృష్టికి తీసుకెళ్లామని వాటిని పరిష్కరిస్తామని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఆర్యవైశ్యులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. నా గెలుపులో ఆర్యవైశ్యులు ఎంతో కీలకపాత్ర పోషజంచారన్నారు. కమ్యునిటీ హాల్ నిర్మాణం కోసం స్థలం అడిగారని దీనిని కచ్చితంగా నెరవేరుస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా చర్యలు చేపడుతున్నట్లు తె లిపారు. మరోవైపు అనంతపురం నగరంలో ఐదు డివిజన్ల నుంచి పోటీ చేసే అవకాశం ఇవ్వాలని కోరుతున్నారని దీనిని కచ్చితంగా పరిశీలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్‌మురళీ, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ; తెలుగు యువత నాయకులు లింగారెడ్డి, మ ఐనార్టీ నాయకులు తాజుద్దీన్; మున్వర్, మాజీ కౌన్సిలర్ మల్లెల దుర్గేష్, అనంతపురం జిల్లా ఆర్యవైశ్య సంఘ గౌరవాధ్యక్షులు తలవల రామ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు సిరిగుప్ప వెంకటేష్, కొత్తూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మచ్చా నరసింహులు, పాతూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పిన్ని, నాగరత్నం, ఆర్యవైశ్య సంఘ సభ్యులు కృష్ణం రఘు, తాటి మధు, నాగభూషణం, వెకట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 5న తిరుపతి సిఎండి కార్యాలయం ఎదుట ధర్నా

- యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డి సూరిబాబు



సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర నాయకుడు సూరిబాబు

**అనంతపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త బ్యూరో**

విద్యుత్ రంగంలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డి.సూరిబాబు డిమాండ్ చేశారు. ఆదివారం అనంతపురంజిల్లా కేంద్రంలోని గనేనాయక్ భవన్ సిఐటియు కార్యాలయంలో యూనియన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. యునైటెడ్ ఎలక్ట్రిషిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్,నబబి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు సూరిబాబు, సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు ఎం.నాగమణి, ఎస్.నాగేంద్రకుమార్, యూనియన్ నాయకులతో కలిసి సెప్టెంబర్ 5వ తేదీన తిరుపతిలో సిఎండి కార్యాలయం ఎదుట చేపట్టనున్న ధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ రంగం మూడు డిస్కంలో ఈపీడిసిఎల్ విశాఖపట్నం, సిపిడిసిఎల్ విజయవాడ, ఎస్పీడిసిఎల్ తిరుపతి పరిధజలో 23500 కాంటాక్ట్ కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. పీఎస్ రేట్ కార్మికులు, మీటర్ రీడర్లు, బిల్ కలెక్షన్ ఏజెంట్లు, ఎస్పీఎం హమాలీలు, ట్రాన్స్‌ఫారం రిపేరింగ్ కార్మికులు 6వేల మంది కార్మికులు పని చేస్తున్నారని ట్రాన్స్‌కో జన్కో, డిస్కం మూడు డిస్కంలో పరిధిలో 17500 మంది కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. వీరందరికీ థర్డ్ పార్టీ ద్వారా వేతనాలు చెల్లిస్తున్నారని తెలిపారు. ఈ థర్డ్ పార్టీ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వమే ఈ కార్మికులందరినీ విలీనం తీసుకుని నేరుగా వారికే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కొత్తగా రిక్రూట్‌మెంట్ చేసిన పిస్ట్ ఆపరేటర్లకు పాత కార్మికులకు ఇస్తున్న వేతనాలు వీరికి కూడా సమాన వేతనాలు చెల్లించాలన్నారు. తెలంగాణప్రభుత్వం అమలు చేస్తున్న విధానాన్ని రాష్ట్రంలో కూడా అమలు చేసి కాంట్రాక్ట్ కార్మికులందరినీ విలీనం చేసుకుని వేతనాలు, డిఎ, హెచ్‌ఆర్‌ఏ అమలు చేయాలని డిమాండ్ చేశారు. వాచ్‌మెన్లను ప్రతి సబ్ స్టేషన్లలో నియమించానలి కోరారు. నైపుణ్యత లేని వాచ్‌మెన్లను ఫీల్డ్‌లో వినియోగించడం వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వాచ్‌మెన్‌లను సబ్‌స్టేషన్‌లనే పని చేయించాలని కోరారు. ఇపిఎఫ్ ఈఎస్ఐ చట్టాలు అమలు చేయాలని కార్మికులకు ఈపీఎఫ్ ఈఎస్ఐ చెల్లించి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని వారి కాంట్రాక్ట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా స్టోర్‌లో పనిచేస్తున్న హమాలీలు ఎనిమిది సంవత్సరాలుగా పని చేస్తున్నారని వారిని పని చేసుకునేలా అప్పగించాలని డిమాండ్ చేశారు. విఆర్‌లు పని చేస్తున్న బిల్ క లెక్టర్లు, రెవెన్యూ క్యాషియర్లకు ఎలాంటి ప్రభుత్వ సెలవులు మంజూరు చేయకుండా పని ఒత్తిడి వల్ల ఇ బ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ సెలవుల్లో పని చేస్తే క్యాంపెన్సర్ లెటర్ ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఉన్న వాటిని అధికారులు తుంగలోపు తొక్కడం సరికాదన్నారు.



పోస్టర్లు విడుదల చేస్తున్న యూనియన్ నాయకులు

వారికి ప్రభుత్వ సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 1998, 2002 సంవత్సరాలలో సిఐటియు అనుబంధ సంఘం యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సమరశీల పోరాటం చేయడం వల్ల 6వేల మందిని రెగ్యులర్ చేశారని, 2007లో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో 7014 మందిని కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేశారని గుర్తు చేశారు. 2002లో రెగ్యులర్ అయిన ఉద్యోగులందరికీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ చేసే దిశలో అడుగులు వేస్తోందని అదాని అంబానీ వంటి కార్పొరేట్ దిగజాలకు అప్పగించేందుకు కుట్ర చేస్తోందన్నారు. విద్యుత్ రంగం ప్రైవేటీకరణ జరిగితే ప్రజలపై భారాల పెరిగే ప్రమాదం ఉందని ప్రభుత్వ రంగంలోనే విద్యుత్ రంగం కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన హక్కుల కోసం సిఐటియుగా ఐక్యమత్యంతో పోరాడుతాం అన్నారు. విద్యుత్ రంగం ఎంతో కీలకమైన వ్యవస్థని వాటిని పటిష్టం చేసేందుకు ప్రభుత్వాలు కృషిచేయాలని తెలిపారు. సాధజంచడానికి సమస్యలు పరిష్కరించుకోవడానికి ఐక్య పోరాటాలే మార్గమని కార్మికులు అందరూ ఐక్యంగా పోరాడాలని సెప్టెంబర్ 5వ తేదీన తిరుపతిలో సీఎండి కార్యాలయం ఎదుట చేపడుతున్న ధర్నాకు హాజరై విజయవంతం చేయాలని డిమాండ్ చేశారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే దశలవారీ పోరాటాలకు శ్రీకారం చుడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ లక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మారుతి కుమార్, రాష్ట్ర సీనియర్ నాయకులు ఎం.రామచంద్ర, కాంట్రాక్ట్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు మధు, మహబూబ్ బాషా, ఎస్కేయం బాషా, సెక్యూరిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాగభూషణ్‌రెడ్డి, చోర్ హమాలీ యూనియన్ నాయకులు గంగాధర్, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

అక్కచెల్లెమ్మలను లక్షాధికారులు చేయడం కోసమే

# లఖ్ పతి దీదీ అమలు

- అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ
- జిల్లాలో 887 స్వయం సహాయక సంఘాల లఖ్ పతి దీదీలకు రూ.80.56 కోట్ల బ్యాంకురుణాల పంపిణీ
- జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ



ప్రధాని నరేంద్రమోడి సందేశం వీక్షిస్తున్న ఎంపి, జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, అర్బన్ ఎమ్మెల్యే



స్వయం సహాయక సంఘాల సభ్యులకు మెగా చెక్కు అందచేస్తున్న దృశ్యం

**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 25 ప్రభాతవార్త**

మహారాష్ట్రంలోని జెల్గాన్ నుండి ఆదివారం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుననన లఖ్ పతి దీదీ కార్యక్రమం కింద మహిళలను సత్కరించే కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్రమోడి పాల్గొన్న కార్యక్రమాన్ని అనంతపురం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి భవనం నుండి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ, జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి అంబికా లక్ష్మినారాయణ మాట్లాడుతూ లఖ్ పతి దీదీ కార్యక్రమాన్ని దేశ ప్రధాని నరేంద్రమోడి తీసుకరావడం జరిగిందన్నారు. అక్కచెల్లెమ్మను లక్షాధికారులను చేయాలని వారిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించిన లక్ష రూపాయల రుణాన్ని ఉపయోగించుకుని జీవనోపాధి పెంచుకునేలా చూడాలని, భారీ, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడం లేదా మహిళలకు చేతనైన రంగంలో అభివృద్ధి సాధించేందుకు ఉన్న అవకాశాలను ఉపయోగించుకునే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క మహిళను లక్షాధికారులను చేసే అవకాశం ప్రభుత్వం కల్పించిందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ మాట్లాడుతూ జిల్లాలో 887 స్వయం సహాయ సంఘాల సభ్యులైన లఖ్ పతి దీదీలకు 80.56 కోట్ల బ్యాంకు రుణాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. లఖ్ పతి దీదీ అంటే ఒక లక్ష రూపాయలు లేదా అంతకంటే ఎక్కువ వార్షిక కుటుంబ ఆదాయాన్ని ఆర్జించే ఒక స్వయంన సహాయక సంఘం సభ్యురాలిని ఈ ఆదాయం సగటు నెలవారి ఆదాయం పది వేలు మించి వుండేటట్టు తద్వారా ఇది స్థిరంగా వుంటూ కనీసం నాలుగు వ్యవసాయ రుతువులు లేదా వ్యాపారాలకు వర్తిస్తుందన్నారు. జిల్లాకు 5,738 లఖ్ పతి దీదీల లక్ష్యం కేటాయించడం జరగగా ఇప్పటి వరకు 5,738 లఖ్ పతి దీదీలను గుర్తించి వంద శాతం లక్ష్యాన్ని చేరుకోవడం జరిగిందన్నారు. బ్యాంకు లింకేజి, స్త్రీనిధి, ఉన్నత సామాజిక పెట్టుబడి నిధి ద్వారా లఖ్ పతి దీదీలకు ఆర్థిక సహాయం అందించి స్థిరమైన జీవనోపాధి కల్పించి లఖ్ పతి దీదీ కావడానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జెడ్‌పిచైర్‌పర్సన్ మాట్లాడుతూ మహిళా సాధికారత సాధించిన సమాజం అభివృద్ధి పథంలో నడుస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుని తమ కాళ్లపై తాము నిలబడాలన్నారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ లఖ్ పతి దీదీ కార్యక్రమాన్ని స్వయం సహాయక సంఘం సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందించిన రుణాలను ఉపయోగించుకుని మహిళలు లక్షాధికారులు కావాలన్నారు. అనంతరం జిల్లాలో 887 స్వయం సహాయకనసంఘాల లఖ్ పతి దీదీలకు 80.56 కోట్ల బ్యాంకు రుణాలకు సంబంధించి మెగా చెక్కును ఎంపి, జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్, ఎమ్మెల్యే, తదితరులు అందచేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి ఓబులమ్మ, ఎపిడి ఈశ్వరయ్య, స్వయం సహాయక సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనే లక్‌పతి దీదీ ముఖ్యలక్ష్యం



లక్‌పతి దీదీ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షిస్తున్న జిల్లా కలెక్టర్,అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు

**శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 25, ప్రభాతవార్త ప్రతినిధి:**

మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక స్వావలంభన సాధించాలన్నదే కేంద్ర ప్రభుత్వం లక్‌పతి దీదీ కార్యక్రమం ముఖ్యలక్ష్యమని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ తెలియజేశారు. ఆదివారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు డిఆర్‌డిఎ పిడి నరసయ్య ఆధ్వర్యంలో ఈ లక్‌పతి దీదీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహారాష్ట్రలోని జెల్గాన్ నుండి కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న లక్‌పతి దీదీ కార్యక్రమం క్రింద మహిళలను ప్రోత్సహిస్తూ సత్కరించే కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్రమోడి కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు ద్వారా జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, డిపిఎంలురామ్మోహన్, రామిరెడ్డి, జిల్లా సమాఖ్య అధ్యక్షులు సిద్ధ గంగమ్మ, ఎపిఎం వెంకటప్ప స్వయం సహాయక బృందాల ప్రతినిధులు, మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ఈ రుణాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని జీవనోపాధి, ఆర్థిక పరిపుష్టి సాదించాలని ముఖ్యంగా వ్యవసాయ రంగానికి చేరువుగా ఉన్న మహిళలు ఈ పథకం సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ పథకాల పట్ల సరైన అవగాహన కలిగి ఉండి సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేటికి జిల్లాలో 2,676 మంది లక్‌పతి దీదీలను గుఇరత ంచి స్వయం సహాయక సంఘాల సభ్యులకు సుమారు 22.13 కోట్ల రుణం బ్యాంకుల ద్వారా పంపిణీ చేశామని, లక్‌పతి దీదీకి నిర్వచనం మహిళలు ఒక లక్షల రూపాలయ వార్షిక ఆదాయం కలిగిఉండాలని, సగటున నెలకు రూ.10వేలకు మించి ఆదాయం ఉండాలన్నదే లక్ష్యమన్నారు. ఇది స్థిరంగా ఉంటూ కనీసం నాలుగు వ్యవసాయ రుతువులు లేదా వ్యాపారాలకు వర్తిస్తుందని, కేవలం మహిళలు తమ ఆదాయం కోసం మాత్రమేకాకుండా శాశ్వత జోవనోపాధి పద్ధతులను ఎంచుకొని వారి జీవన ప్రమాణాలు పెంచుకోవాలన్నారు. జిల్లాకు 5 సంవత్సరాల కాలానికి 9,757 లక్‌పతి దీదీలు లక్ష్యంగా కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అలాగే వంద రోజుల ప్రణాళికలో భాగంగా కేటాయించినలక్ష్యానికి దగ్గరగా చేరుకోవడం జరుగుతున్నట్లు తెలిపారు. బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, ఉన్నతి సామాజిక పెట్టుబడి నిధి (సిఐఎఫ్) ద్వారా లక్‌పతి దీదీ లకు ఆర్థిక సాయం అందించి స్థిరమైన జీవనోపాధి కల్పించి లక్‌పతి దీదీ కావడానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పశుసంవర్ధక, వ్యవసాయ, పండ్లతోటల పెంపకం, రైతుసాధికార సంస్థల లాభాలు పరిశ్రమల శాఖ రూట్ సెట్ తదితర శాఖల సమన్వయం చేసుకొని లక్‌పతి దీదీలకు ఆర్థికసాయం చేసి వారికి జీవనోపాధి కల్పించడం కోసం అమలు చేస్తున్న ఈ పథకం జిల్లాలో మంచి ఫలితాలు సాధిస్తుందన్న ఆశాభావంను కలెక్టర్ వ్యక్తం చేశారు. అనంతరం పుట్టపర్తి, లేపాక్షి మండలాల్లోని స్వయం సహాయక సంఘాలకు ఒక్కోక్క మండలానికి రూ.10 లక్షల చొప్పునమెగా చెక్‌ను జిల్లా కలెక్టర్ అందజేశారు.



మెగా చెక్‌ను పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

**నాడు నేడులో అవినీతి అధికారులపై చర్యలు లేనట్టేనా..?**

4

**ఒకే అధికారికి...నాలుగు కీలక పోస్టులు...!**

# ఇళ్లపై యమపాశాలు.. నిత్యం భయం..భయం..

- ఇళ్లపై వెళ్లిన విద్యుత్ తీగల నుంచి మాకు రక్షణ కల్పించండి..
- ఎమ్మెల్యే రాజుకు వినతిపత్రాన్ని అందజేసిన టిడి పల్లి తాండవాసులు



ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేస్తున్న తండా మహిళలు

మడకశిర టౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త

మడకశిర మండల పరిధిలోని టిడి పల్లి తండా గ్రామంలోని అతి తక్కువ ఎత్తులో 11 కెవి విద్యుత్ తీగలు దాదాపు 8 ఇళ్లపై వేలాడుతుండడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని లైన్లు ఏకంగా బిల్డింగ్‌ల మీదుగా, మరికొన్ని ఇళ్లకు దగ్గరగా ఉండడంతో ఈ ఇళ్ల యజమానులు నిత్యం భయం భయంగా ఉంటున్నారు. ముఖ్యంగా పిల్లలు ఎక్కడ ఇంటి మీదకి వెళ్లి కరెంట్ తీగలను పట్టుకుంటారో అని హడలిపోతున్నారు. రైతులు పండించిన పంటలను మేడలపై ఆరబెట్టుకోవాలన్నా భయపడుతున్నారు. వైర్లను తొలగించాలని గత ప్రభుత్వంలో వైసీపీ ఎమ్మెల్యే తిప్పేస్వామి, అధికారులకు దృష్టికి ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. విద్యుత్ తీగలతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయంగా ఉంది. విద్యుత్ స్తంభాలను ఉన్న చోట నుంచి మరొక చోటికి మార్చి పెద్ద పోల్స్ వేసి వైర్లపైకి లాగాలని ఆదివారం మధ్యాహ్నం పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో ఎమ్మెల్యే రాజు దృష్టికి టిడి పల్లి తండాకు చెందిన మహిళలు సమస్యను అర్జీ రూపంలో అందజేశారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే రాజు విద్యుత్ అధికారులతో చర్చించి మీ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని టిడిపల్లి తండా మహిళలకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యం



ప్రశంసాపత్రాలను అందచేస్తున్న దృశ్యం

అమరాపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడి మహిళా సంఘాల సభ్యులతో ఆదివారం ఉదయం జరిగిన లైవ్ ప్రోగ్రాం కార్యక్రమం వెలుగు కార్యాలయంలో ఏపిఎం తిప్పన్న ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపిపి ఈరన్న, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మాజీ టిడిపి మండల కన్వీనర్ శివరుద్రప్పలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడి లైవ్ ద్వారా మహిళా సంఘాల సభ్యులకు ఇచ్చిన సందేశాన్ని టివి ద్వారా వీక్షించారు. ముఖ్యంగా వికసిత్ భారత్ కార్యక్రమం ద్వారా 2047 నాటికి భారతదేశంలో అగ్రగామి ఆదాయ వనరులు కలిగిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని ఎంపిపి ఈరన్న, ఎపిఎం తిప్పన్నలు పేర్కొన్నారు. 100 రోజుల ప్రణాళిక ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంకు గాను మండలంలో 2,17,85,000 రూపాయలను మహిళా సంఘాల సభ్యులకు అందచేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీవనోపాదుల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి సాధించిన మహిళా సంఘాల సభ్యులకు ప్రశంసాపత్రాలను అందచేశారు. అదేవిధంగా వీరికి గ్రామైక్య సంఘాల ద్వారా ఆర్థిక అభివృద్ధికి ప్రోత్సహించిన వెలుగు ఆనిమేటర్లకు కూడా ప్రశంసాపత్రాలను అందచేశారు. రాష్ట్రంలో లక్షలోపు ఆదాయం కలిగిన మహిళలకు జీవనోపాధుల ద్వారా ఉపాధి అవకాశాలను కల్పించి ఆదాయం పెంచే లక్ష్యంతో ప్రధానమంత్రి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల మహిళా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# నేడు శ్రీవీరనాగేంద్రస్వామి వార్షికోత్సవ వేడుకలు



అమరాపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త

మండలంలోని మద్దనకుంట గ్రామంలో భక్తుల ఆరాధ్యదైవమైన శ్రీవీరనాగప్పస్వామి 19వ వార్షికోత్సవ వేడుకలను హారతి ఉత్సవాలు, చోళమాంబదేవి పూజా కార్యక్రమాలను సోమవారం వైభవంగా నిర్వహిస్తున్నట్లు గ్రామ ప్రజలు, బిఎల్ఆర్ బ్రిక్స్ యజమాని వీరక్యాతరాయప్ప తెలిపారు. పూజా కార్యక్రమాన్ని కల్లెప్ప నవర వంశస్థులు ఆధ్వర్యంలో నిర్వహించడంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని మద్దనకుంట కావేలమ్మ హనుమంతరాయప్ప వారిచే ఏర్పాటు చేసినట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# అమరాపురంలో ఉచిత వైద్యశిబిరం

అమరాపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం పట్టణంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో అమరాపురం వైద్య ఆరోగ్యమైత్రి కూటమి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్రదుర్గం స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ జ్యోతి విజయయుమారి, పావగడ పట్టణానికి చెందిన డాక్టర్ ఓంకార్‌నాయక్ ఆధ్వర్యంలో రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. కర్ణాటక ప్రాంతానికి చెందిన ప్రజలు కూడా ఈ శిబిరంలో పాల్గొన్నారు. అనంతరం అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైత్రి కూటమి సభ్యులు డాక్టర్ బసవరాజ్, ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌మూర్తి, మంజునాథ్, హనుమంతరాయ, మెడికల్ అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# సంవత్సరానికి లక్షలోపు ఆదాయం ఉన్న వారిని లక్షాధికారులను చేయడం ధ్యేయం

- జడ్పిటిసి, ఏపిఎం



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పిటిసి ఉమేష్

అగళి, ఆగస్టు 25 ప్రభాతవార్త

సంవత్సరానికి లక్షలోపు ఆదాయం ఉన్నవారిని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించి వారిని లక్షాదికారులను చేయడమే ధ్యేయంగా మహారాష్ట్రలో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రధాని ప్రారంభించారని, జడ్పిటిసి ఉమేష్, ఏపిఎం సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పిటిసి మాట్లాడుతూ.. మహిళల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని, ఆంధ్రప్రదేశ్‌లో డ్వాక్రా సంఘాలకు శ్రీకారం చుట్టింది తెలుగుదేశం హయాంలోనే అన్నారు. సంవత్సరానికి లక్షలోపు ఆదాయం ఉన్నవారిని లక్షపైన ఆధాయం వచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణను ఏర్పాటు చేసిందన్నారు. వీటి కోసం అవగాహన సదస్సులు, శిక్షణ తరగతులతోపాటు చేతి వృత్తులు, చిన్న, సన్నకారు వ్యాపారులు, ఆవులు, గేదెల పెంపకం లాంటి వాటిని ప్రోత్సహించి వారి ఆదాయాన్ని పెంచే మార్గాలను అన్వేషిస్తున్నామన్నారు. మండలంలో లక్షలోపు ఆదాయం ఉన్న మహిళలు 2,551 మంది ఉన్నారని, ప్రతి గ్రామానికి ఇలాంటి వారిని ఐదు మందిని గుర్తించగా మండలంలో 171 మందిని ప్రత్యేకంగా గుర్తించినట్లు ఏపిఎం సురేష్ తెలిపారు. ఇలాంటి మహిళలకు సిఐఎఫ్ రుణాలు, బ్యాంకు లింకేజీ రుణాలు, స్త్రీ నిధి, ఉన్నతి లాంటి రుణాలు అందిస్తామన్నారు. గతంలో సంఘానికి 10-15 లక్షల వరకు రుణాలు ఇస్తే ఇప్పుడు ఏకంగా సంఘాలకు 25 లక్షల వరకు రుణాలను అందిస్తామని ఒక్కో మహిళకు 2.50 లక్షలు అందుతాయని, వీటితో అభివృద్ధి సాధించుకోవచ్చన్నారు. సున్నా వడ్డీకి రుణాలు అందించడంతోపాటు సబ్సిడి రుణాలు సైతం అందిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీలకు కూడా ప్రత్యేకంగా కార్యచరణ తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బసవరాజు, సిసిలు, ఆనిమేటర్లు పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకుని మృతికి సిడబ్ల్యూసి మెంబర్ సంతాపం

అగళి, ఆగస్టు 25 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి

మండల కేంద్రమైన అగళికి చెందిన సీనియర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు దాసప్ప (85) అనారోగ్యంతో మృతి చెందారు. బలిజ గౌడ దేవరాజు తండ్రి దాసప్ప ఆకస్మికంగా మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి దాసప్ప మృతికి నివాళులు అర్పించారు. దాసప్ప మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దాసప్ప మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు. కుటుంబ సభ్యులను ఓదర్చారు. జడ్పిటిసి ఉమేష్ తదితరులు దాసప్ప మృతికి సంతాపం వ్యక్తం చేసి, పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే సుధాకర్‌తోపాటు కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ నివాళులు అర్పించారు. జడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ.. అన్యోన్యంగా అందరితోనూ కలుపుగోలుగా ఉండేవారని గౌడ్ దేవరాజు తండ్రి అకాల మరణం నన్నెంతో బాధించిందన్నారు.

# వెలుగు మహిళల వెలుగు కోసమే లఖ్ పతి దీదీ కార్యక్రమం




సమావేశంలో పాల్గొన్న ఎన్‌డిఎ కూటమి నేతలు

గోరంట్ల, ఆగస్టు 25 ప్రభాతవార్త

ప్రధాని నరేంద్రమోడి, కూటమి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లఖ్ పతి దీదీ కార్యక్రమం గోరంట్ల వెలుగు కార్యాలయంలో ఆదివారం జరిగింది. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని లక్షల రూపాయల రుణాలు ఇచ్చి వారికి స్వయం ఉపాధి కల్పించి మహిళలు కుటుంబపోషణకి అండగా నిలవాలని అలాగే తీసుకున్న రుణాలు క్రమం తప్పకుండా కట్టాలని ఈ కార్యక్రమంలో తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్, మండల అధ్యక్షులు సంతోష్, తెలుగుదేశం నాయకులు రవినాయక్, హరి, మణెమ్మ, మహిళా మండలి జాతీయ అధ్యక్షురాలు బిజెపి స్టేట్ నాయకురాలు, అడ్వకేట్ రమాపావని, స్థానిక వెలుగు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు పోలీస్ పిజిఆర్ఎస్ కార్యక్రమం రద్దు

పుట్టపర్తి, ఆగస్టు 25, ప్రభాతవార్త

జిల్లా పోలీస్ కార్యాలయం నందు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా ఎస్‌పి వి.రత్న ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వ సెలవు కారణంగా ఈ కార్యక్రమం రద్దుచేయడం జరిగిందని, ఈ విషయాన్ని సుదూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు గమనించాలని ఆమె కోరారు.

# ఘనంగా బేగార్లపల్లి రవి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న బేగార్లపల్లి రవి



బేగార్లపల్లి రవిని సన్మానిస్తున్న తేదేపా నాయకులు

మడకశిర ఆగస్టు 25 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే ఎంఎస్.రాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ బేగార్లపల్లి రవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాలాజినగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం బేగార్లపల్లి రవి జన్మదినోత్సవం సందర్భంగా కేక్‌ను కట్ చేసి కేక్‌ను స్వీట్లను అందిరికి పంచిపెట్టారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ జయప్ప మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు బేగార్లపల్లి రవిని శాలువాకప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

# గంజాయి విక్రేత అరెస్ట్

పుట్టపర్తి, ఆగస్టు 25, ప్రభాతవార్త



గంజాయితో పట్టుబడ్డ నిందితుడితో సిఐ సునీత, సిబ్బంది

పుట్టపర్తి పట్టణ పరిసర ప్రాంతాల్లో గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అర్బన్ పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు వివరాల ఇలా ఉన్నాయి. అర్బన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎ.సునీత తనకు రాబడిన సమాచారం మేరకు ముద్దాయి కొత్తచెరువు గ్రామానికి చెందిన లక్ష్మయ్య (లేట్) కుమారుడు మెకానిక్ విజయభాస్కర్ (66) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి ఒక్కొక్కటి 6 గ్రాముల చొప్పున 20 గంజాయి పాకెట్లు, లూజు గంజాయి 710 గ్రాములు మొత్తం 830 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ధర్మవరంకు చెందిన ఎరికల పెద్దన్న అనే వ్యక్తి వద్ద నుండి కొత్తచెరువు గ్రామానికి చెందినమెకానిక్ భాస్కర్ ఈ గంగజాయిని కొనుగోలు చేసి పుట్టపర్తి నగరం కమ్మవారిపల్లి రోడ్డు ప్రశాంతి పెట్రోల్ బంకు వద్ద టీ జంక్షన్‌లో ఆదివారం ఉదయం అమ్ముతు ఒడగా పెద్దమనుషుల సమక్షంలో పట్టుకొని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. గంజాయిని సీజ్ చేసి ముద్దాయిని రిమాండ్‌కు పంపిసట్లు సిఐ తెలిపారు. పుట్టపర్తి పరిసర ప్రాంతాల్లోఎక్కడైనా గంజాయి, అక్రమ మద్యం, నాటుసారా వంటి మాదక ద్రవ్యాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు.

# దూదేకులకు రాజకీయ ప్రాధాన్యతకల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న దూదేకుల కుల పెద్దలు



హాజరైన దూదేకుల కులస్తులు

కొత్తచెరువు, ఆగస్టు 25, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా దూదేకుల కులస్తులను కేవలం ఓటరుగానే ఉపయోగించడమే తప్ప రాజకీయ ప్రాధాన్య కల్పించడం లేదని పలువురు వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రమైన కొత్తచెరువులోని దూదేకుల కమిటీ హాలు నందు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తలు మాట్లాడుతూ, దూదేకుల కులస్తులకు బిసిలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేసే కార్పోరేషన్ నిధులను కేవలం దూదేకులకు మాత్రమే అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువద్దామన్నారు. రాష్ట్రంలో దాదాపు 13 లక్షలకు పైచిలుకు జనాభా ఉన్నప్పటికీ ప్రభుత్వం 5 లక్షలకు మించిచూపకుండా తక్కువ మోతాదులో నిధులు కేటాయిస్తున్నదని, వృత్తి విద్యలకు ప్రోత్సాహం అందించడంలో చిన్నచూపు చూస్తున్నారని, కార్పోరేట్ బ్రాండ్ టేబుల్స్‌లో వచ్చిన పరుపులు, బెడ్లు, దిండుల వల్ల తమ వృత్తికి గండి పడిందన్నారు. పేద విద్యార్థులకు మనందరి ఐకమత్యంతో చేయూత నిచ్చి ఉన్నత చదువులు చదివించు కోవాలని పిలుపునిచ్చారు. అన్నిరంగాల్లో ఆణిముత్యాలుగా ఉన్న మన పిల్లలు ఆర్థిక లేమి కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉన్నత శిఖరాలకు చేరుకోలేకపోతున్నారన్నారు. అనంతరం దూదేకుల మండలంలో ఉన్న విశ్రాంత ఉద్యోగులకు దుశ్శాలువలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండల దూదేకుల కుల పెద్దలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# లఖ్ పతి దిది కార్యక్రమం



మహిళా సంఘాలకు అందించిన చెక్కును చూపిస్తున్న దృశ్యం

గుడిబండ, ఆగస్టు 25 ప్రభాతవార్త

గుడిబండ మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన లఖ్ పతి దిది కార్యక్రమాన్ని సిసి రామాంజప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిసి రామాంజప్ప మాట్లాడుతూ.. మహిళలను లక్షాధికారులను చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని, సంవత్సరాదాయం ఒక కుటుంబానికి లక్ష రూపాయలు సమకూరే విధంగా మహిళలకు బ్యాంకు లింకేజ్, స్త్రీ నిధి, సిఐఎఫ్ ఉన్నతి పథకాల ద్వారా రుణాలు అందించి మ హిళలను లక్షాధికారులను చేయడానికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను మహిళలు సద్వినియోగం చేసుకుని వారికి అవకాశమున్న, ఆసక్తి ఉన్న రంగాలలో అభివృద్ధి చెందేవిధంగా కృషి చేయాలని సిసిలు, విఓఎలకు సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మహిళల అభివృద్ధి కోసం ఇప్పటి వరకు 2 కోట్ల 15 లక్షల 50 వేలరూపాయల రుణాలను మండలంలోని 236 మంది మహిళా సంఘాల మహిళలకు అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిలు రామాంజప్ప, శాంతమ్మ, చౌడమ్మ, హనుమంతరాయప్ప, శ్రీధర్, ఆదిల్ బాషా, మల్లికార్జున, మండల సమాఖ్య అధ్యక్షురాలు తిప్పమ్మ తదితర విఓఏలు పాల్గొన్నారు.

# నరేంద్రమోదీ ప్రభుత్వంలో మహిళలకు అగ్రస్థానం

తాడిమర్రి, ఆగస్టు 25 ప్రభాతవార్త



మహిళలకు కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వ హయాంలో మహిళలకు అత్యున్నతస్థానం కల్పించి చట్ట సభల్లో వారికి ప్రత్యేకతను ఇస్తున్నట్లు ధర్మవరం నియోజకవర్గం బిజెపి నాయకులు గంగలకుంట గోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మహిళా సమాఖ్య కార్యాలయంలో జరిగిన మహిళా సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చట్ట సభల్లో 33 శాతం మహిళలకు కేటాయించడం ద్వారా వారిని రాజకీయాల్లో అత్యున్నత స్థానాన్ని పొందుతున్నారని, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో సైతం పలు రాజకీయ పదవుల్లో మహిళలు రాణిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా బిజెపి ప్రభుత్వం మహిళలకు ఇచ్చే సదుపాయాలను వివరిస్తూ పొందు పర్చిన కరపత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం సాంబశివుడు, తాడిమర్రి సర్పంచు బాలమ్మ, పలువురు మహిళా ప్రతినిధులు, డ్వాక్రా సంఘాల సభ్యులు బిజెపి నాయకులు చంద్రమోహన్, పోతులయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు గణేష్, వినోద్, రవి, పక్కీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. వెలుగు అధికారులు వెలుగు సిబ్బంది, డ్వాక్రా మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీకొల్హాపురమ్మ దేవత నూతన విగ్రహ ప్రతిష్ట

- శిఖర కలశ, మహా కుంభాభిషేకం, మహోత్సవం..



శ్రీ శ్రీ శ్రీ కొల్హాపురమ్మ దేవత ఆలయం, అమ్మవారి మూల విరాట్

చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త

స్వస్తి శ్రీ, క్రోధనామ సంవత్సర, శ్రావణమాసం, కృష్ణపక్షే దశమితేది బుధవారం ను ంచి 30వ తేది శుక్రవారం 8 గంటల నుంచి 9 గంటల వరకు కన్యాల్నగంలో శ్రీశ్రీశ్రీ కొల్హాపురమ్మ, దేవత విగ్రహ ప్రతిష్ట, శిఖర కలశ, సాహిత, మహ కుంభాభిషేకం, మహోత్సవం, జరుగును అని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లిలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో, గ్రామ దేవత కొల్హాపురమ్మ, నూతన దేవాలయ, ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా 30వ తేది శుక్రవారం ఉదయం 8 గంటలకు కన్యాలగ్నంలో ప్రాతఃకాల పూజ, దీక్ష హోమం, ప్రతిష్ట హోమం శాంతి పొష్టిక మూల మంత్ర హోమంలో యంత్ర ప్రతిష్ట, శిఖర ప్రతిష్ట, బలి ప్రధానములు, పూర్ణాహుతి, కుంభాభిషేకం, సర్వదర్శనం, ఆశీర్వచనాలు జరుగునని, అలాగే అన్నదాన కార్యక్రమం జరుగునని, కావున ప్రజలందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

# పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ముందుకు




మాట్లాడుతున్న లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేణగోపాలాచార్యులు

ధర్మవరం రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త

పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ముందుకు వెళ్తోందని అధ్యక్షులు వేణుగోపాలాచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈఓఆర్డి అశోక్‌కుమార్‌రెడ్డి హాజరు కాగా పట్టణంలో ఆదివారం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి చికిత్స శిభిరంను నిర్వహించారు. నేటి శిభిరానికి కీర్తి శేషులు, మాజీ లయన్స్ క్లబ్ అధ్యక్షులు గవ్వల లక్ష్మీనారాయణ (లడ్డు), వారి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు వ్యవహరించడం జరిగిందని లయన్స్ క్లబ్ కిమిటీ వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని పేపద ప్రజలందరికీ కంటి వెలుగును ప్రసాదించడం లక్ష్యంగా దాతల సహకారంతో ముందుకు వెళ్తుందని ఈ క్రమంలో బాగానే దేశ వ్యాప్తంగా లయన్స్ క్లబ్ ప్రజలందరికీ వివిధ సేవా కార్యక్రమాలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ శిభిరంలో 95 మ ంది కంటి రోగులు పాల్గొనగా అందులో 54 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ముఖ్య అతిథి అశోక్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ చేస్తున్నటువంటి సేవలు పేద ప్రజలకు ఒక వరంలా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రమేష్, కోశాధికారి నాగేంద్ర, పల్లె గోపాల్, ఉట్టి శివ ప్రసాద్, చందా నాగరాజు, కొత్తపాలెం కుమార్, ఆప్తాలమిక్ అసిస్టెంట్ నాగేంద్ర, కృష్ణమూర్తి, పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

# సాధన పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

ధర్మవరం రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త



వివిధ వేషధారణల్లో చిన్నారులు

పట్టణంలో మార్కెట్ వీధిలోగల సాధన ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఆదివారం కన్నుల పండువగా జరిగాయి. పాఠశాల ప్రాంగణంలో బాల కృష్ణులు బాల గోపికలతో శ్రీకృష్ణ లీలల చిన్నారుల నాటక ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సీతాపతిరావు మాట్లాడుతూ.. శ్రీకృష్ణాష్టమి విశిష్టతను కృష్ణ తత్వాన్ని బోధించి మన ఉన్నతికి ఎలా అన్వయించుకోవాలి అన్న విషయాలను విద్యార్థులకు బోధించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో చిన్నారులతో పాటు పాఠశాల అధ్యాపక బృందం కుళ్లాయమ్మ, వాణి, మీనాజ్ బేగం, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కురుబ ఆరాధ్య దైవం విగ్రహాలను ఏర్పాటు చేస్తాం



మాట్లాడుతున్న కురుబ సంఘం అధ్యక్షులు బోరంపల్లి ఆంజినేయులు

కుందుర్పి, ఆగస్టు 25 ప్రభాతవార్త

మండలంలో వివిధ గ్రామాల్లో కురుబ ఆరాధ్య దైవం భక్త కనకదాస విగ్రహాల ఏర్పాటుకు కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురువ సంఘం అధ్యక్షులు బోరంపల్లి ఆంజినేయులు పేర్కొన్నారు. ఆదివారం కుందుర్పి మండల కేంద్రంలో నిర్వహించిన మండల కురుబ సంఘం సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా బోరంపల్లి ఆంజినేయులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా కురుబలు అత్యధిక శాతంగా ఉన్నామని, వివిధ రాజకీయ పక్షాలు వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన కురుబలకు అత్యధిక స్తానాలు కేటాయించాలని కోరారు. జిల్లాలో జనాభా పరంగా అధికంగా ఉన్న కులాల్లో కురుబ కులస్తులు రెండో స్థానంలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ సంఘం అధ్యక్షులతో పాటు కురుబ సంఘం అధ్యక్షులు రామక్కపల్లి నాగరాజు, మండల అధ్యక్షుడు రమేష్, నియోజకవర్గ కురుబ సంఘం సీనియర్ నాయకులు కురుగౌడ, నాగ రాజు, కరేగౌడ, రామకృష్ణ, మల్లికార్జున, విటల్, కురుబ సంఘం శ్రేణులు పాల్గొన్నారు.

# కడుపునొప్పి తాళలేక మహిళ ఆత్మహత్య

ధర్మవరం రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త



రొద్దం మండలానికి చెందిన సురేంద్రతో ధర్మవరం మండలం మల్కాపురం గ్రామానికి చెందిన అపర్ణతో ఆరు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. సురేంద్ర ప్రముఖ కియా కంపెనీలో డ్రైవర్‌గా పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. అపర్ణ ఇటీవల మల్కాపురం గ్రామం పుట్టింటికి వచ్చింది. గత కొంత కాలంగా కడుపు నొప్పితో బాధపడుతూ ఉన్న క్రమంలో ఇంటిలో ఎవరు లేని సమయంలో కడుపునొప్పి భరించలేక ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుని చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలికి ఒక కూతురు,కుమారుడు ఉన్నారు. మృతురాలు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## అనంతపురం ఎంపి అంబిక లక్ష్మినారాయణతో సిపిఎం నేతల భేటి

అనంతపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపురంజిల్లాలో శ్రీరామిరెడ్డి మంచి నీటి పథకం కింద పని చేయు ఉద్యోగులు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అనంతపురం లోక్ సభ సభ్యుడు అంబికా లక్ష్మినారాయణ దృష్టికి సిఐటియు నాయకులు ప్రత్యేకంగా ఆదివారం కలిసి విన్నవించారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ల కార్మికులకు రావాల్సిన బకాయిలను చెల్లించడంతోపాటు భవిష్యత్తులో కూడా వారి ఇబ్బందులకు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని, మంచి నీటి సరఫరాలో కూడా ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని వారు ఎంపి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విధంగా పలు సమస్యలను ఎంపి దృష్టికి తీసుకెళ్లగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకెళ్తారని ఎంపి వారికి హామీ ఇచ్చారు. ఇదే విధంగా హిందూపురం ఎంపి బికె.పార్థసారధి, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ని కూడా కలిసి సమస్యలను విన్నవించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ తాగునీటి కార్మికుల నాయకులు ఎర్రిస్వామి, త్రిలోక్, నాగరాజ్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.


ఎంపి అంబిక లక్ష్మినారాయణ కలిసిన సిఐటియు జిల్లా నేతలు

## అథ్లెటిక్ అసోషియేషన్‌కు నూతన కార్యవర్గం ఎంపిక

అనంతపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా స్టేట్ మాఫీ మాస్టర్ అథ్లెటిక్స్ అసోషియేషన్‌కు ఆదివారం నూతన కార్యవర్గం ఎన్నుకున్నట్లు అసోషియేషన్ అధ్యక్షులు సుధా కర్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. నూతన కమిటీ కార్యవర్గం వివరాలు ఇలువున్నాయి. అసోషియేషన్ గౌరవ అధ్యక్షులుగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గు పాటి వెంకటేశ్వరరావు, అధ్యక్షులుగా కె.దివాకర్‌బాబు (రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), వైస్ ప్రెసిడెంట్ ఎస్.రామకృష్ణ, ఎస్.సీకిందర్, ట్రెజరర్ డిపి.అం కిరెడ్డికి, జాయింట్ సెక్రెటరీ కె.నాగరాజు, ఈసి మెంబర్స్‌గా ఎస్.శ్రీనివాస్ యాదవ్, బి.రంగస్వామి, అడ్వైజర్ బి.ఈశ్వర్‌రెడ్డి, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అని సుధాకర్‌బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. తదుపరి మా అసోషియేషన్ తరపున డిస్టిక్ సెలక్షన్స్, స్టేట్ మీట్ ఈ అసోషియేషన్ ద్వారానే జరుపబడును వారు తెలియజేశారు.


నూతన కార్యవర్గం సభ్యులు

## ఘనంగా డేరంగుల విష్ణు జయంతి వేడుకలు

శింగనమల, ఆగస్టు 25 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని ఆర్‌కె నగర్‌లోని బిజెపి బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కీ.శే.డేరంగుల విష్ణు జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. తండ్రి సూర్యనారాయణ, తల్లి అనుషల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు వారి మిత్ర బృందంతో కలిసి నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. నేడు విష్ణు మన మధ్య భౌతికంగా లేకున్నా, ఆయన జ్ఞాపకాలతో జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింద న్నారు. అనంతరం ఓబిసి జిల్లా కార్యదర్శి కుంచెపు గంగాధర్ మాట్లా డుతూ.. విష్ణు మన మధ్య లేకపోవడం తీరని లోటని, భారతీయ జనతా పార్టీకి పెద్ద లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో షమీర్, ఇలాయాజ్, జగ్గు, వెంకి, జీవ, చిన్న, భీమా, వారి మిత్ర బృందం ఉన్నారు.



నివాళులు అర్పిస్తున్న బిజెపి నాయకులు కుంచెపు గంగాధర్

## రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

యాడికి, ఆగస్టు 25 ప్రభాతవార్త

శ్రీకృష్ణ జన్మాష్టమి, వినాయకచవితి పండుగలను శాంతి యుతంగా జరుపుకోవాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్ ఆవరణలో ఆదివారం సిఐ ఈరన్న మండలంలోని 18 మంది రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆయా పండుగలను శక్తి భావంతో జరుపుకోవాలన్నారు. ఆయా పర్వదినాల్లో శాంతియుతంగా మెళగాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడరాదని ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు.


రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సిఐ ఈరన్న

## సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన చేనేత కార్మికులు

యాడికి, ఆగస్టు 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ ఈరన్నను జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికుల స్థితిగతు లపై ఆర్థిక పరిస్థితులపై చర్చి ంచినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మామిళ్ల నారాయణస్వామి, కార్యదర్శి నాగభూషణం, మంజునాథ్‌ఆచారి, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు నరసింహులు, కన్వీనర్ కోదండరావు, సోమ రాజేష్, ఆజీపేట రామాంజినేయులు, మామిళ్ల చంద్ర, తదితరులు పాల్గొన్నారు.


సిఐని సన్మానిస్తున్న చేనేత కార్మికులు

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు తరలిరండి

యాడికి, ఆగస్టు 25 ప్రభాతవార్త

మండలంలోని వి.కొట్టాలపల్లి గ్రామంలోని శ్రీరాధాకృష్ణ దేవస్థానంలో ఈ నెల 27వతేదీన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 9 నుండి స్వామివారికి అభిషేకం, అర్చనలు, మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అలాగే శ్రీకృష్ణుని ఉపదేశం, ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. సాయంత్రం శ్రీరాధాకృష్ణులను గ్రామంలో పల్లకిపై ఊరేగించనున్నారు. రాత్రి భజన కార్యక్రమంతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. పెద్దఎత్తున భక్తులు ఈ వేడుకల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ ధర్మకర్త శ్రీనివాసయాదవ్, రంగారెడ్డి, గంగరాజు, రఘు, రాములు కోరారు.

## నేడు శ్రీకృష్ణాష్టమి వేడుకలు

తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 25 ప్రభాతవార్త

పట్టణంలోని గణేష్‌నగర్‌లోని శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో సోమవారం రుద్రశక్తి అర్బన్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు సొసైటీ వ్యవస్థాపకులు భీమిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం సాయంత్రం 4 గంటలకు ఈ వేడుకలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుని వేషదారణలో ఆకట్టుకున్న చిన్నారులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందచేయడం జరుగుతుందని ఆయన తెలియచేశారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు పటిష్ట భద్రత

**పుట్టపర్తి, ఆగస్టు 25, ప్రభాతవార్త**

ప్రశాంతినిలయంలో జరుగుతున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి వి.రత్న ఆదేశాల మేరకు పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు దిశ డిఎస్‌పి, పుట్టపర్తి ఇన్‌చార్జ్ డిఎస్‌పి ఆవుల శ్రీనివాసరావు తెలిపారు. ఈ వేడుకలకు వైజాగ్ నుండి 2,500 మంది భక్తులు విచ్చేశారని వీరితో పాటు స్థానిక భక్తులు, దేశవిదేశాల నుండి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని తగిన పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పుట్టపర్తి ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకు స్థానికులు సహకరించాలని ఆయన కోరారు.

## తూతూ మంత్రంగా నిర్మించిన డ్రైనేజీ కాలువలు

### -నాసిరకంగా నిర్మించిన డ్రైనేజి కాలువలు
### - పొంచి ఉన్న ప్రమాదాలు - పట్టించుకోని అధికారులు


ఆర్ అండ్ బి నిర్మించిన డ్రైనేజీ కాలువలో ఇరుక్కుపోయిన ఆటో


ప్రమాదానికి పొంచి ఉన్న కల్వర్టు గుంతలు

నల్లచెరువు, ఆగస్టు 25, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ కూడలి నందు రోడ్డుకు నడిబొడ్డున ఆర్ అండ్ బి వాళ్ళు నిర్మించిన కల్వర్టు పనులు నాసిరకంగా నిర్మించిన కల్వర్టు పాడైపోవడంతో పెద్ద గుంతలు ఏర్పడడం జరిగింది. ప్రయాణికులు, వస్తూ పోయే వాహనదారులు, ఆటోలు, ద్విచక్రవాహనాలు ప్రమాదాలకు గురవుతున్నారని గ్రామ ప్రజలు, వాహనదారులు వాపోతున్నారు. గ్రామ సర్పంచ్ చొరవతో తాత్కాలిక మరమ్మత్తులు చేసిన ప్పటికీ అది మళ్ళీ అలాగే గుంతలుగా ఏర్పడుతోంది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని పూర్తి స్థాయిలో కల్వర్టు కూలే పరిస్థితి ఏర్పడుతుందని వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ కాలువ పనులు శాశ్వతంగా మరమ్మతు_లు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## నేడు ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

నల్లచెరువు, ఆగస్టు 25, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో వెలసియున్న వేణుగోపాలస్వామి దేవాలయం నందు శ్రీకృష్ణ భగవానుల వారి జన్మాష్టమి వేడుకలు నేడు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అధ్యక్షులు దాదం శివారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, టిడిపి నాయకులు వాల్మీకి పవన్‌కుమార్‌రెడ్డి, జి.కృష్ణమోహన్‌నాయుడు, కెవి.రమేష్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరవ్వడం జరుగుతుంది. ఉదయం శ్రీకృష్ణ భగవానునికి అభిషేకం, అష్టోత్తర పూజ, మంగళహారతి, ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పూజలు నిర్వహించి శ్రీకృష్ణుడి జననం గురించి ఉపన్యాసం చేయబడును. భక్తులు విరివిరిగా పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ అన్నప్రసాదాలు స్వీకరించాలని తెలిపారు.


ప్రత్యేక అలంకరణలో శ్రీకృష్ణుడి మూలవిరాట్

## డ్వాక్రా సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో లఖ్ పతి దీదీ కార్యక్రమం

యాడికి, ఆగస్టు 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో ఆదివారం ఐకెపి ఏపిఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో లఖ్ పతి దీదీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘం సభ్యులకు చెక్కులు పంపిణీ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిభ కలిగిన 5 మంది సభ్యులను సన్మానించి కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం గురించి అధికారులు సభ్యులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.


కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

## పాఠశాలకు క్రీడా సామాగ్రి పంపిణీ

అమరాపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త

మండలంలోని వలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు టియోసఫికల్ ఆర్డర్ ఆఫ్ సర్వీస్ సంస్థ జాతీయ డైరెక్టర్ శివప్రసాద్, రాయలసీమ టియోసఫికల్ ఆర్డర్ ఆఫ్ సర్వీస్ కార్యదర్శి గురుకిరణ్ ఆధ్వర్యంలో క్రీడాసామాగ్రిని అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు శ్రీనివాస్‌మూర్తి, డాక్టర్ బసవరాజ్, తదితరులు పాల్గొన్నారు. సంస్థ ద్వారా దాదాపు 60 వేల రూపాయల విలువైన క్రీడాసామాగ్రిని అందచేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయ బృందం దాతలను ఘనంగా సన్మానించారు. కర్ణాటక సరిహద్దున వున్న వలస ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడల్లో మంచి నైపుణ్యత సాధించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.


క్రీడాసామాగ్రిని అందచేస్తున్న దృశ్యం

## నేటి నుండి శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు

అమరాపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త

మండలంలోని తమ్ముడేపల్లి గ్రామంలో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను సోమవారం నుండి నిర్వహించనున్నట్లు శ్రీకృష్ణసేవా సమితి సభ్యులు, శివలింగప్ప తెలిపారు. ఈ వేడుకలు మూడు రోజుల పాటు వివిధ ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాల మధ్య నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యుసి సభ్యుడు రఘువీరారెడ్డి, టిడిపి మడకశిర నియోజ కవర్గం ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వా మి, మాజీ జెడ్‌పిటిసి నరసింహామూర్తిలు ముఖ్యఅతిథులుగా విచ్చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా అమరాపురం, వలస, కాచికుంట, చిట్టనడుకు, హేమావతి, నిద్రగట్ట, కె.శివరం, గొల్లహట్టి గ్రామాల్లో కూడా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆయా గ్రామాల కమిటీ సభ్యులు తెలిపారు.


శ్రీకృష్ణభగవాన్

## మహిళలను లక్షాధికారులను చేయడమే లక్‌పతి దీదీ యోజన పథకం ఉద్దేశం

### - లక్‌పతి దీదీ యోజన పథకం ప్రారంభోత్సవంలో మండల నాయకులు

నల్లచెరువు, ఆగస్టు 25, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం నందు ఏపిఎం రవీంద్ర ఏర్పాటు చేసిన లక్‌పతి దీదీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు. పేదలను లక్షాధికారులను చేయడమే లక్‌పతి దీదీ యోజన పథకం ముఖ్య ఉద్దేశమనీ మండల నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏపిఎం రవీంద్ర మాట్లాడుతూ ప్రతి మహిళను లక్షాధికారులను చేయడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమ న్నారు. ఇందులో భాగంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సంవత్సరం పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ పథకం మహిళ లు తమ కుటుంబ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుకోవడానికి ఉపయోగ పడుతుందన్నారు. దేశ ప్రధానమంత్రి లక్‌పతి దీదీ యోజన పథకం ప్రారంభో త్సవాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మహిళలు వీక్షించారు. అనంతరం మండల వ్యాప్తంగా లక్ పతి దీదీ యోజన పథకానికి అర్హులుగా 2500 మంది మహిళా సభ్యులను గుర్తించినట్లు తెలిపారు. సంవత్సర కుటుంబ ఆ దాయం లక్ష రూపాయలలోపు ఉన్నఎ మహిళా సంఘాల సభ్యురాళ్ళ ంద రూ ఈ లక్‌పతి దీదీ యోజన పథకానికి అర్హులన్నారు. 2024 నుండి 20 29లోపు ఈ మహిళా సభ్యు రాళ్ళందరినీ లక్షాధికారు లను చేయడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ మన్నారు. అనంతరం సభ్యురాళ్ళకు పథకం యొక్క అర్హత పత్రాలను అం దజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ రాజశేఖర్, సీనియర్ నాయకులు వాదలపల్లి అబ్దుల్ ఖాధర్, మాజీ జెడ్పిటిసి నాగభూష ణనా యుడు, మాజీ ఎంపిపి మాబు సాబ్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అశ్వత్ నాయుడు, ఎద్దుల అంజినప్ప, నాగిరెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.


లక్‌పతి దీదీ యోజన పథకం కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏపిఎం రవీంద్ర


లక్‌పతి దీదీ యోజన పథకం యొక్క అర్హత పత్రాలను అందజేస్తున్న సీనియర్ నాయకులు అబ్దుల్ ఖాదర్

## ప్రతి మహిళను లక్పతి దీదిలుగా తయారు చేయడమే ప్రధాని సంకల్పం

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 25, ప్రభాతవార్త : స్వయం సహాయక మహిళా సంఘాలలో ఉన్న మహిళల వార్షిక ఆదాయం లక్షరూపాయలు అంతకంటే ఎక్కువ వచ్చే విధంగా వారికి అవసరమైన ఆర్థిక తోడా ్పటును అందించి వారిని లక ్పతి దీదిలుగా తయారు చేయాలన్నదే దేశ ప్రధాని నరేంద్ర మోది సంకల్పం అని ఏపియం రమణప్ప వెల్లడించారు. స్థానిక డిఆర్‌డిఏ వెలుగు పల్లవి మండల సమాఖ్య కార్యాలయంలో ఆదివారం లక్పతి దీది లైవ్ వర్చువల్ విధానం ద్వారా ప్రధాని నరేంద్రమోది ఇచ్చిన సందేశాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమానికి మండల సమాఖ్య అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, కార్యదర్శి లక్ష్మీదేవి, ఎంపిడీఓ కార్యాలయ పర్యవేక్షకులు పూల రెడ్డెప్పలు పాల్గొన్నారు. అనంతరం ఏపియం రమణప్ప మాట్లాడుతూ …శిక్షణలు, మౌలిక సదుపాయాలు, ఆర్థిక సహాయం అందించి మెరుగైన జీవనోపాదులను ఏర్పాటు చేసుకునేలా సిఆర్పీలు మ్యాపింగ్ చేయాలన్నారు. వంద రోజుల కార్యాచరణలో భాగంగా అనునిత్యం ప్రతి మహిళా సంఘ కార్యకలాపాలను పర్యవేక్షించాలన్నారు. ప్రధానంగా సంఘ సభ్యుల జీవనోపాధిని మెరుగుపరచడం, బలోపేతం చేయడం, సభ్యుల ఆస్తులు పెంపొంది ంచడం, స్కిల్ డెవలప్‌మెంట్, ఫైనాన్స్ మరియు మార్కెట్లో సదుపాయాలను సరళతరం చేయడం వంటి వాటిపై శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేకంగా అవసరమైన వారికి వ్యక్తి గత రుణాలు ఇప్పించడం ద్వారా వారి ఆర్థిక వనరలు పెంపొంది ప్రధాని లక్ష్యం సాకారం అవుతుందన్నారు. అలాగే మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులు, దీన దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన, గ్రామణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలు, ప్రధాన మంత్రి ఆవాస యోజన వంటి పథకాలను గ్రూపు సభ్యులకు వర్తింపచేయడంతో ఆర్థికంగా బలోపేతం కావచ ్చని సూచించారు. లక్పతి దీదిలనే తయారు చేయడానికి సీఆర్పీలే ప్రధాన పాత్ర పోషించా లన్నారు. అనంతరం మహిళ సంఘ సభ్యులకు ప్రశంశా పత్రాలను అందచేశారు. ఈ సమావేశంలో సీసిలు వేణుగోపాల్, శ్రీనివాసులు, వెంకటరమణ, చంద్రారెడ్డి, హేమభూషణ, మునెప్ప, ఎంఎస్‌ఏ తదితరులు పాల్గొన్నారు.


లక్పతి దీది కార్యక్రమాన్ని వీక్షిస్తున్న మహిళలు

## పార్టీకి సేవ చేసిన వారికే అగ్రస్థానం

### - నిస్వార్థంగా పనిచేసే కార్యకర్తలు ఉన్నంత కాలం టిడిపికి తిరుగులేదు
### - ఎమ్మెల్యే సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 25, ప్రభాతవార్త : కష్టకాలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి సేవ చేసిన వారికే అగ్రస్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు స్పష్టం చేశారు. మన టిడిపి యాప్ ద్వారా పార్టీ సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి క్రియాశీలకంగా నిలిచిన కార్యర్తలకు ఆదివారం ఎమ్మెలే , మాజీ మంత్రి పల్లెలు ప్రశంశా ప్రతాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సిం ధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు మాట్లాడుతూ. ..తెలుగుదేశం పార్టీ నిస్వార్థ సేవలు అందించిన కార్యకర్తలను ఎల్లప్పుడు గుర్తుం చుకుంటుందన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే కార్యర్తలు ఉన్నంత కాలం పార్టీకి తిరుగు ఉండదన్నారు. పార్టీకి కష్టపడ్డ వారికి తగిన ప్రాధాన్యం ఇచ్చి ప్రోత్సహిస్తా మన్నారు. అనంతరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి పల్లెలు పొగాకు షానవాజ్, గండికోట ఇర్షాద్, నల్లజోడు క్రిష్ణమూర్తి, మనోహర్ తదితరులను అభినందించి ప్రశంశా పత్రాలను అందచేశారు.


ప్రశంశా పత్రాలు అందుకున్న టిడిపి కార్యకర్తలు

## సెప్టెంబర్ 14న జాతీయ లోక్‌అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోండి

### - సత్వర న్యాయం, పరిహారానికి చక్కటి అవకాశం.....
### - జిల్లా న్యాయమూర్తి కె.జి.శాంతి

బళ్లారి, ఆగస్టు25, ప్రభాతవార్త; జాతీయ న్యాయసేవల ప్రాధికారం, రాష్ట్ర న్యాయసేవల ప్రాధికారం, జిల్లా న్యాయసేవల అథారిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 14వ తేదీన జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు, ఇందులో సార్వజనికులు పాల్గొని పెండింగ్‌లో ఉన్న తమ కేసుల్ని పరిష్కరించుకోవాలని జిల్లా పధ్రాన సెషన్స్ కోర్టు న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవల అథారిటీ అధ్యక్షులు కె.జి.శాంతి పిలుపునిచ్చారు. నగరంలోని తాళూరు రోడ్డులోని నూతన కోర్టు భవనంలోని వి.సి.హాలులో శనివారం పత్రికాగోష్టిలో మాట్లాడారు. కక్షిదారులు తమ కేసుల సత్వర న్యాయం కోసం జాతీయ లోక్‌అదాలత్‌లో పాల్గొని రాజీ మూలకంగా పరిష్కరించుకోవచ్చునని చెప్పారు. కోర్టుల్లో సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న వివిధ సివిల్, క్రిమినల్, చెక్‌బౌన్స్, బ్యాంకు, మోటార్ వాహన ప్రమాదాలు, వైవాహిక, కుటు ంబ కలహాల కేసుల్ని రాజీ మూలకంగా ఈ మెగా లోక్‌అదాలత్‌లో పరిష్కరించుకునే వీలు ఉన్నదన్నారు. సార్వజనికులు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. బళ్లారి, విజయనగర జిల్లాల పరిధిలో 31 కోర్టుల్లో 59,434 కేసులు విచారణలో ఉన్నట్లు, 4,109 కేసులు రాజీ మూలకంగా పరిష్కరించే వీలు ఉన్నట్లు గుర్తించడం జరిగింది. వీటిల్లో 905 కేసులు రాజీ ద్వారానే పరిష్కరించడం జరిగింది. మిగిలిన కేసుల్ని రాజీ మూలకంగానే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రతిరోజూ అన్ని కోర్టుల్లో మెగా లోక్‌అదాలత్‌కు సంబంధించి న్యాయమూర్తి, న్యాయవాదుల సమక్షంలో కక్షిదారుల్ని ఒప్పించే విచారణ జరుగుతుంది. తద్వారా వారిని రాజీ పడడం ద్వారా కేసుల్ని పరిష్కరించు కోవచ్చునని చెప్పారు. సార్వజ నికులు తమ కేసులకు సంబం ధించి కోర్టుల్లో ముందస్తు సిట్టింగ్ లను సద్వినియోగం చేసుకోవ చ్చునని చెప్పారు. గతంలో జరిగిన లోక అదాలత్‌లో ఉత్తమ స్పందన లభించిందని, 1,13, 540 కేసులు పరిశీలనకు రాగా, 11,902 పెండింగ్ కేసులతో పాటు మొత్తం 1,25,442 కేసుల్లో రూ.74,54,519 పరిహారాన్ని ప్రకటించినట్లు, సెప్టెంబర్ 14వ తేదీన జరిగే లోక్‌అదాలత్‌లో ఈ లక్ష్యాన్ని మరింత పెంచ నున్నట్లు చెప్పారు. ఈ సందర్భంలో సీనియర్ సివిల్ న్యాయమూర్తి, జిల్లా లీగల్‌సెల్ అథారిటీ మెంబర్ సెక్రటరీ రాజేష్ ఎన్.హొసమణి తదితర సిబ్బంది పాల్గొన్నారు.


జిల్లా కోర్టులో పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.జి.శాంతి

## జిందాల్ సంస్థకు భూముల కేటాయింపు..... డీవైఎఫ్ఐ ఖండన

బళ్లారి, ఆగస్టు25, ప్రభాతవార్త; తోరణగల్ వద్ద గల జిందాల్ స్టీల్ ప్లాంట్(జేఎస్‌డబ్లూ ్య) సంస్థకు సండూరు తాలూకాలోని 3,667.31 ఎకరాల భూముల్ని ప్రభుత్వం కేటాయించడాన్ని ఖండిస్తూ సీపీఎం, డీవైఎఫ్ఐకు చెందిన కార్యకర్తలు జిందాల్ స్టీల్ ప్లాంట్ పాత గేటు వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను తగలబెట్టి ప్రతిఘటన చేపట్టారు. డీవైఎఫ్ఐ సండూరు తాలూకా అధ్యక్షుడు ఎ.ఎ.రహీం మాట్లాడుతూ 2006-07లో జిందాల్ కంపెనీకి లీజు, విక్రయం ప్రాతిపదికపై మంజూరు చేసిన తోరణగల్-కురేకుప్ప వద్ద గల 2 వేల ఎకరాల భూములకు ప్రతి ఎకరాకు రూ.1.22 లక్షల ప్రకారం తోరణగల్, ముసేనాయకనహళ్ళి, ఎరబనహళ్లి గ్రామాలకు చెందిన 1666 ఎకరాల భూములకు ఎకరాకు రూ.1.50 లక్షల ప్రకారం నిర్ణయించి విక్రయించేందుకు తీర్మానిస్తూ శుక్రవారం రాష్ట్ర మంత్రివర్గం సభ నిర్ణయం తీసుకోవడం ఖండనీయమని ఆరోపించారు. గతంలో జిందాల్ కంపెనీకి భూములు కేటాయించడాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిందని, అయితే ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ జిందాల్ కంపెనీకి భూములు విక్రయించడంపై తీర్మానం తీసుకోవడం ప్రజా వ్యతిరేక చర్య అని విమర్శించారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 2010లోనే ఎకరా భూమికి రూ.30 లక్షలు ధరను నిర్ణయిస్తూ సుప్రీంకోర్టు ఆదేశించిందని, అయితే రాష్ట్ర ప్రభుత్వం అతి తక్కువ ధరకు జిందాల్ కంపెనీకి 3,667 ఎకరాల భూమిని విక్రయించడం ప్రభుత్వ ఖజానాకు నష్టం తెచ్చినట్లు ప్రతిఘటనలో పాల్గొన్న సీపీఎం నాయకుడు ఎ.స్వామి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.ఎం.చెన్నబసయ్యలు డిమాండ్ చేశారు.


జిందాల్‌కు భూముల కేటాయింపును ఖండిస్తూ ప్రతిఘటన చేస్తున్న డీవైఎఫ్ఐ కార్యకర్తలు

## డ్రాగన్ పండ్లతోటను సందర్శించిన విద్యార్థుల బృందం


డ్రాగన్ ఫ్రూట్స్ పండ్లతోటను సందర్శించిన విద్యార్థుల బృందం

బళ్లారి, ఆగస్టు25, ప్రభాతవార్త; విజయనగర జిల్లా హగరి బొమ్మనహళ్లి తాలూకా అంకసముద్ర ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు గ్రామంలో ఓ రైతు పండించిన డ్రాగన్ పండ్లతోటను సందర్శించి పంట సాగు గురించి రైతును అడిగి వివరాలు సేకరించారు. విద్యార్థుల్ని తీసుకొచ్చిన ఉపాధ్యాయులు ఈ సందర్భంలో డ్రాగన్ పండులో ఉండే పోషకాంశాలు, ఖనిజ లవణాలు, విటమిన్లు, ప్రాధాన్యత గురించి వివరించారు. సైన్స్ టీచర్ ఎస్.బి.లక్ష్మి చైనా దేశంలో విస్తారంగా పడే డ్రాగన్ ఫ్రూట్‌ను భారతదేశంలోనూ మన రైతులు పంటను సాగు చేస్తుండడం విశేషమని, విదేశీ పండ్లను కూడా భారతదేశం నేలల్లో పండించి మన రైతులు అందరికీ స్ఫూర్తిదాయకంగా ఉన్నారని చెప్పారు.

**CHANGE OF NAME**

I, Mohammed Tasneem banu (Old Name) D/o SMD MAHABOOB VALI, D.No. 4-330-B, 3rd Road, New Town, Anantapur-515004 Anantapur (Dist) Andhra Pradesh. Changing My Name From 'Mohammed Tasneem Banu' (Old Name) To **'Shaik Tasneem Banu'** (New Name). Henceforth, I Am Being Called As **'Shaik Tasneem Banu'** For All Purposes.

